నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 12
PAGES

## పెద్ద మోటర్ కాంగ్రెసోళ్లు ఇత్తరా?



ఇప్పుడు 24 గంటల కరెంట్ ఉన్నది. ఎప్పుడంటే అప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. ఇంత మంచిగ ఎవుసం నడువంగ కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ అంటున్నరు. ఎట్ల అంటే 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటున్నరు. కొంచెమన్న సోయుండాలె. ఎవుసానికి ఏం మోటర్లు వాడుతమో కూడా తెల్వదా..? రైతులు 3, 5 హెచ్‌పీ మోటర్లతోనే ఎవుసం చేస్తున్నరు. నీళ్ల ఎల్లుబాటును బట్టి 2 నుంచి 4 గంటల్లో ఎకరం పారించుకుంటున్నరు. పెద్ద మోటర్ అంటే అయ్యే పనేనా..? అది కొనాలంటే లక్ష రూపాయలు కావాలె. చిన్న, సన్నకారు రైతులు ఎక్కడి నుంచి తెస్తరు. ఆ పైసలు ఏమన్న కాంగ్రెసోళ్లు ఇత్తరా..? లేక రేవంత్ రెడ్డి ఆ మోటర్ కొనిత్తడా..? తెల్వకపోతే తెల్వనట్టే ఉండాలి గానీ, ఇట్ల ఝూటా మాటలు మాట్లడద్దు. రేవంత్‌రెడ్డికి ఎద్దెర్కనా..? ఎవుసమెర్కనా..? ఇంకా ఆళ్లను మేం నమ్ముతమా..? రైతుల కోసం ఎంతో చేసిన కేసీఆర్ సారుపై మాకు నమ్మకమున్నది. మళ్ల ఆయననే గెలిపించుకుంటం.

- నేవూరి బాల్‌రెడ్డి, రైతు, దమ్మన్నపేట (గంభీరావుపేట మండలం)

# నువ్వద్దు.. నీ కరెంటద్దు

**కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే**

- యాభై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పడొచ్చి మళ్లీ మాయమాటలు చెబుతున్రు
- పూటకో మాటతో ఆగం చేస్తున్రు
- మూడు గంటల కరెంట్‌తో ఎకురమైనా తడుస్తదా..
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- మమ్మల్ని అప్పుల పాలు చేసేందుకేనా..
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెస్తడు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

..మధ్యపేజీలో



‘కాంగ్రెసోళ్లకు ఎద్దెర్కనా.. ఎవుసమెర్కనా..? ఎవుసం చేసెటోళ్లకైతే రైతుల బాధలు తెలుస్తయి. వీళ్లకేం తెలుస్తయి? అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సాధ్యమంటే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఒక్కో రైతు రూ.లక్ష ఖర్చు వెట్టి పెద్ద మోటర్ కొనాలా..? వాటితో మాకు ఏం ఫాయిదా..? మాపై భారం వేసి అప్పుల పాల్జేసేందుకేనా..? యాభై ఏండ్లు అధికారంల ఉండి ఏం చేయలె. ఓ కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు సచ్చిపోయినా ఆ కుటుంబాన్ని ఆదుకోలె. ఇప్పుడేమో పూటకోమాట చెప్పి పరేషాన్ చేస్తున్రు. వాళ్లను నమ్మద్దు.. వాళ్ల కరెంట్ అసలే వద్దు’ అని జిల్లా రైతులు కుండబద్ధలు కొడుతున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. ఏ పార్టీ అయినా ప్రజలకు మేలు చేసేలా మాట్లాడాలే గానీ, ఇలా ఆగం చేయద్దని సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)





# ధరణి ఎత్తేస్తే దోపిడే

**మళ్లీ ఎనకటి ‘కాలం’ వస్తది**

**ఆ పార్టీ నాయకులను నమ్మేది లేదు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**



నేను అరవై ఏండ్ల సంఎవుసం చేస్తున్న. తెలంగాణ రాక ముందు రైతులు ఎన్ని కష్టాలు అనుభవించిన్రు. భూములు తారుమారయై ఎంతో గోసపడ్డరు. పట్వారీలు రాసిందే లెక్క ఉండు. చానా మంది పట్టాల కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిర్గెటోళ్లు. రిజిస్ట్రేషన్ అయినా మ్యుటేషన్ల కోసం పట్వార్లు తిప్పుకొనేటోళ్లు. ఇప్పుడా పరిస్థితి ఉన్నదా..? కేసీఆర్ ధరణిని తెచ్చినంక నిమిషాల్లో పట్టా అయితున్నది. పత్రాలు చేతికొస్తున్నయి. భూములకు కూడా భద్రత దొరికింది. అంత మంచిగున్న టైంల ఈ కాంగ్రెసోళ్లు రైతులపై పగపట్టిన్రు. ధరణిని తీసేస్తమంటున్రు. ఎందుకు దళారుల రాజ్యం కోసమా..? లంచగొండి వ్యవస్థను తెచ్చేందుకా..? అట్లయితే మళ్ల రైతులకు గోసే. దోపిడీ మొదలైతది. అందుకే అడ్డదిడ్డం మాట్లడుతున్న కాంగ్రెసోళ్లకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతం.

- బోరిగాయ బుచ్చిరాములు, రైతు, మామిడిపల్లి (కోనరావుపేట)

..మధ్యపేజీలో

# ప్రగతిని చూడండి.. ఆశీర్వదించండి

**ఆగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలి**



ముస్తాబాద్‌లో రోడ్‌షోకు అశేషంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- *నేను మీరు పెంచిన బిడ్డను*
- *మీ దయతోనే నాకీ గుర్తింపు*

- తొమ్మిదిన్నరేండ్లలో మీరు గర్వపడేలా అభివృద్ధి చేసిన
- సిరిసిల్లను నంబర్‌వన్‌గా నిలిపిన
- గోదావరి జలాలతో చెరువులను నింపుకొన్నం
- ఎట్లుండె ముస్తాబాద్.. ఎట్లయింది
- డిగ్రీ కళాశాల మంజూరు చేయిస్త
- జనవరిలో అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు
- ఎన్నికలు రాగానే కులం, మతం పుట్టుకొస్తయి
- సోషల్ మీడియా పోస్టులకు పడిపోవద్దు
- ముస్తాబాద్ రోడ్‌షోలో సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

.. 12లో



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

### కాంగ్రెస్ పాలనే దరిద్రం

అసలు కాంగ్రెస్ పాలనే దరిద్రం. పదకొండు సార్లు అవకాశమిచ్చినా ప్రజలకు చేసిందేమీలేదు. మళ్లీ ఇప్పుడొచ్చి ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలంటున్రు. వ్యవసాయంపై అవగాహన లేక 3గంటల కరెంటని, 10 హెచ్‌పీ మోటర్లని మాట్లాడుతున్రు. కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతు బంధు వద్దని, భట్టివిక్రమార్క ధరణి పోర్టల్‌ను తొలగిస్తానని, పాత పట్వారీ వ్యవస్థను తెస్తామని చెబుతున్రు. కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదంటున్రు. ముస్తాబాద్‌కు వచ్చి కరెంటు తీగలు పట్టుకుంటే కరెంటు ఉన్నదో లేదో తెలుస్తుంది.

- మంత్రి కేటీఆర్

‘నేను మీరు పెంచిన బిడ్డను. మీ అందరి దయతో ఎమ్మెల్యేఅయిన. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రినైన. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సిరిసిల్ల ఎమ్మెల్యేగానే నాకు గుర్తింపు లభించింది. తొమిదిన్నరేండ్లలో మీరు గర్వపడేలా అభివృద్ధి చేసిన. సిరిసిల్లను అన్నిరంగాల్లో నంబర్‌వన్‌గా నిలిపిన. బడులను బాగు చేసుకున్నం. గోదావరి జలాలతో చెరువులను నింపుకొన్నం. పుట్లకొద్దీ వడ్లు పండిస్తున్నం. బాధ్యతలు పెరగడం వల్ల రాష్ట్రమంతా ప్రచారం చేయాల్సి వస్తున్నది. నాకు ప్రతి ఒక్కరినీ కలువాలని, ప్రతి గ్రామానికీ రావాలని ఉన్నది. కానీ, రాలేకపోతున్నా. అభివృద్ధిని చూడండి. ఎట్లుండె ముస్తాబాద్ మండలం.. ఇప్పుడెట్లయిందో చూడండి. మీరు మరోసారి ఆశీర్వదించాలి’ అని సిరిసిల్ల అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ముస్తాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోకు ఆయన హాజరయ్యారు. అశేషంగా తరలివచ్చిన జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికలు రాగానే కులంమతం పుట్టకొస్తాయని, ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. మరోసారి తనను ఆశీర్వదించాలని, మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు.

-రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) సిరిసిల్ల/ముస్తాబాద్

# అభివృద్ధికి బాటలు వేసుకున్నాం

- మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్
- చందుర్తి, రుద్రంగి మండలాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ప్రచారం

.. 4లో



చందుర్తి : సనుగులలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు